శాకంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు


పేటలోని శాకాంబరి అలంకారంలో శ్రీకనకదుర్గ అమ్మవారు, దేవాలయం


విశాఖ స్టీల్ ప్లాంట్ మైన్స్ వద్ద శాకంబరిదేవి అలంకారంలో నాగసత్యమ్మ అమ్మవారు


ప్రత్యేకాలంకరణలో అమ్మవారు


కనకదుర్గ అమ్మవారికి ఆషాఢం సారెను తీసుకువస్తున్న రాంబంటు సేవాదళం సభ్యులు

జగ్గయ్యపేట అర్బన్: ఆషాఢ మాస శుక్రవారం సందర్భంగా జగ్గయ్యపేటలోని నకాశిబజారులో వేంచేసియున్న శ్రీకనకదుర్గ అమ్మవారు శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు సమర్పించిన కూరగాయలు, ఆకుకూరలతో అర్చకులు అయ్యప్ప దీక్షితులు అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ మూర్తికి ప్రత్యేక అలంకరణ చేశారు. కూరగాయలతో అలంకరించడంతో ఆలయ ప్రాంగణం ప్రత్యేకాకర్షణగా నిలిచింది. తొలుత అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాలు, పండ్ల రసాలు, ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రీతికరమైన కదంబ ప్రసాదాన్ని దేవస్థానం ఇంప్రూవ్‌మెంట్ ప్రైవేటు కమిటీ పంపిణీ చేసింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శించుకుని పూజలు చేశారు.

అమ్మవారికి సారె సమర్పణ..

స్థానిక నకాశిబజారులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాడ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలో అభయాంజనేయస్వామి దేవస్థానానికి చెందిన రాంబంటు సేవాదళం సభ్యులు పాదయాత్రగా వచ్చి అమ్మవారికి ఆషాఢం సారె సమర్పించారు. కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ఇంప్రూవ్‌మెంట్ ప్రైవేటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ మైన్స్ టౌన్‌షిప్ వద్ద...

పట్టణ సమీపంలోని విశాపట్నం స్టీల్‌ప్లాంట్ మైన్స్ క్వార్టర్స్ సమీపంలో ఉన్న శ్రీనాగసత్యమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని శాకంబరి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల కూరగాయలు, పళ్లతో అమ్మవారిని అలంకరించారు. వీఎస్‌పీ జేఎల్‌ఎం ఇన్‌చార్జి నాగరాజు, ఉద్యోగ ప్రముఖులు పీఆర్‌కె.రాజు, కృష్ణమూర్తి, జె.ప్రసాద్, ఎం.సన్యాసిరావు, భక్తులు పాల్గొన్నారు.

నకిలీ వే బిల్లులతో ఇసుక స్వాహా

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు


నిందితులు, స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాకర్లతో ఎస్‌ఈబీ సీఐ మణికంఠరెడ్డి

తొర్రకుంటపాలెం(జగ్గయ్యపేట): అనధికార ఇసుక వే బిల్లులిస్తూ ఓవ్యక్తి పట్టుబడినట్లు ఎస్‌ఈబీ సీఐ మణికంఠరెడ్డి శుక్రవారం తెలిపారు. సీఐ కథనం మేరకు మండలంలోని అనుమంచిపల్లి ఇసుక స్టాకుయార్డు వద్ద ఇసుక కావల్సిన లబ్ధిదారులు స్టాకుయార్డు వద్ద మైనింగ్‌శాఖ ఏర్పాటు చేసిన స్వైపింగ్ మిషన్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్‌చేసి ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి నగదు చెల్లించి ఇసుక పొందాల్సి ఉంది. అయితే గురువారం స్టాకు యార్డు వద్ద జగ్గయ్యపేటకు చెందిన షేక్ సైదా అనే ఓవ్యక్తి ఇసుక కావాల్సిన లబ్ధిదారులకు ఫోన్ పే ద్వారా తన వ్యక్తిగత ఖాతాలోకి నగదు జమ చేయించుకుంటూ అనధికార వే బిల్లులు తీసుకుని ఇసుకను విక్రయిస్తున్నాడు. దాదాపు 50 టన్నుల వరకు ఇసుకకు తన వ్యక్తిగత ఖాతాకు జమ చేసుకుని వే బిల్లులు ఇస్తున్న ప్రక్రియలో విధుల్లోని వీఆర్వో, పంచా యతీ కార్యదర్శులకు అనుమానం రావడంతో వా రు ఎస్‌ఈబీ అధికారులకు సమాచారం అందించా రు. దీంతో ఎస్‌ఈబీ పోలీసులు వే బిల్లులను పరిశీలించి, అవి అనధికార వే బిల్లుగా గుర్తించారు. బలుసుపాడు గ్రామానికి చెందిన పవన్ అనే ఓ వ్యక్తికి ఒక్కరోజే 50టన్నుల ఇసుకను ఇచ్చినట్లు గుర్తించారు. దీంతో ఎస్‌ఈబీ పోలీసులు వెంటనే సైదాతోపాటు ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసు కున్నారు. రెండు ఇసుక ట్రాక్టర్లు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చిల్లకల్లు పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ తెలిపారు.

పారిశుద్ధ్య పరిస్థితి పరిశీలన


తొట్టిలో నీటిని నిల్వలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుహాసిని, కమిషనర్ నాగమల్లేశ్వరరావు


పారిశుద్ధ్య పరిస్థితిపై ఆరోగ్య, మున్సిపల్ సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో సుహాసిని

జగ్గయ్యపేట అర్బన్: వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సుహాసిని సూచించారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా డీఎంవో డాక్టర్ మోతి బాబు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వర రావు కలిసి శుక్రవారం ఆమె ఎర్రకాలువ కట్ట ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి గృహాల వద్ద పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. కొబ్బరి బొండాలు, టైర్లు, నీటి తొట్టె లు, ఖాళీస్థలాల్లోని నీటిలో ఉన్న లార్వాలను గుర్తించారు. ఆయా లార్వాలను స్థానికులకు కూడా చూ పించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని స్థానికులకు సూచించారు. సచివాలయ శానిటరీ సెక్రటరీలు, ఆరోగ్య విభాగం సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలోని పేషంట్లను పరామర్శించారు. అనుమంచిపల్లి గ్రామానికి చెందిన కొట్టె చైతన్య అనే బాలుడు టాన్సిల్స్‌కు సంబంధించిన జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి బాలుని తల్లికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు అనూష, షైలా, పేట ప్రభుత్వాస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆళ్ల హరీష్, సీనియర్ వైద్యులు ఎస్.అనిల్‌కుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, హెల్త్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై రైతులకు శిక్షణ


రైతులకు సూచనలిస్తున్న జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి సత్యవతి

బండిపాలెం(జగ్గయ్యపేట): రైతులు విత్తన ఎంపికలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి సత్యవతి సూచించారు. మండలంలోని బండిపాలెం సచివాలయంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనం తయారీ విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సలహాలు తీసుకుని విత్తనాన్ని తయారు చేసుకోవాలన్నారు. విత్తన ఎంపికలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. జన్యు స్వచ్ఛత ఆధారంగా విత్తన తరాలు, నాణ్యపై అవగాహన పెంచుకోవచ్చన్నారు. జీవ నియంత్రణ పద్ధతులైన సుడోమోనాస్ వాడకం, వేప నూనె వాడి పురుగు మందుల ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో రైతుల పంటపొలాలకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ భవానీ, ఏవో వరలక్ష్మీ, వీఏవో వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా గుమ్మడిదుర్రు పాఠశాల




పచ్చని చెట్ల మధ్య పాఠశాల భవనం, పాఠశాల ముందు ఖాళీ స్థలంలో చేపట్టిన ఆకుకూరల సాగు

గుమ్మడిదుర్రు(పెనుగంచిప్రోలు): మండలంలోని గుమ్మడిదుర్రు ఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయి. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.20లక్షలతో పాఠశాల భవనం, పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం సకల సౌకర్యాలు కల్పించారు. వర్షాకాలం కావడంతో పాఠశాల ముందు ఖాళీ స్థలంలో ఆకుకూరలు మొక్కలు పచ్చగా కళకళలాడుతున్నాయి.పాఠశాల ఆవరణ అంతా పచ్చని చెట్లతో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తోంది. అందంగా ముస్తాబైన పాఠశాలను చూసి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు


పరిటాలలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది


కునికెనపాడులో ర్యాలీ చేస్తున్న ఆరోగ్య, సచివాలయ సిబ్బంది


గండేపల్లిలో రోలులో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న ఆరోగ్య సిబ్బంది


చెవిటికల్లులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి రవికుమార్

ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు

కంచికచర్ల : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కంచికచర్ల ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు.

మండలంలోని గండేపల్లి, కీసర, కంచికచర్ల, కొత్తపేట, కునికెనపాడు, చెవిటికల్లు తదితర గ్రామాల్లో శుకవారం 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధుల బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఎబేట్‌ను పిచకారీ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బందితో పాటు ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉండకుండా ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన పూల కుండీలు, గాబుల్లోని నీటిని రెండు మూడు రోజులకు ఒకసారి మార్చాలన్నారు. పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ వంటి వస్తువులు, ఇంటి పరిసరాల్లో ఉండకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. నీరు పారుదల అయ్యే ప్రాంతాల్లో అడ్డంగా రాళ్లు, జాలీలు వంటివి ఉంటే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాని, రోడ్ల వెంబడి బ్లీచింగ్ సున్నం చల్లించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రత్తిపాటి సునీత, వేల్పుల సునీత, బి.రవికుమార్, బుడ్డి విజయలక్ష్మి, బండారుపల్లి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కనగాల రవికుమార్, జె.రత్నాకర్, రాయిడి బ్రహ్మం, వెల్లంకి రామారావు, పంచాయతీ సిబ్బంది, అంగనవాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభం



బిజినెస్ ఎక్స్‌పోలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీనివాస్

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): బెజవాడ బిజినెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని నాడార్స్ ఫంక్షన్ హాలులో శుక్రవారం బిజినెస్ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డాక్టర్ విస్సాప్రగడ శ్రీనివాస్ ఎక్స్‌పో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు సంతృప్తికరంగా నాణ్యమైన సేవలు అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ ప్రదర్శనలో గృహోపకరణాలు, పిండి వంటలు, పచ్చళ్లు, జ్యూట్ బ్యాగులు, వస్త్రాలు, పూజ సామగ్రి, హెర్బల్ ఉత్పత్తులు తదితర వస్తువుల ప్రదర్శన, అమ్మకం వినియోగదారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. వీటితో పాటు మూడు రోజుల పాటు జరిగే ప్రదర్శనలో ప్రముఖ వైద్యులతో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సప్తగిరి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీదేవి, బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూరి, సంస్థ కార్యదర్శి గంగరాజు సూర్యకుమారి, శిష్టా కుసుమ లావణ్య, సువాణం కళ్యాణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ప్రతి క్రీడాకారుడు ఒలింపిక్ స్ఫూర్తిని అందిపుచ్చుకుని దేశానికి కీర్తిని తీసుకురావాలని విద్యావేత్త డాక్టర్ కిట్టప్ప వైద్యనాథన్ అన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు పతకాలను సాధించాలని కోరుతూ శుక్రవారం ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వైద్యనాథన్ మాట్లాడుతూ ఒలింపిక్స్ క్రీడల్లో మన క్రీడాకారులు మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. విద్యార్థులందరకూ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించాలన్నారు. క్రీడా రంగంలో ఉన్న సదుపాయాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి రాఘవయ్య, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇసుక యార్డు పరిశీలన



అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): అనుమంచిపల్లిలోని ఇసుక స్టాకుయార్డును తహసీల్దార్ శేషగిరి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకుయార్డు రికార్డులను ఆయన పరిశీలించారు. తహశీల్దార్ శేషగిరి మాట్లాడుతూ ఇసుక కావాల్సిన లబ్ధిదారులు మైనింగ్ శాఖకు చెందిన స్కానర్ ద్వారానే నగదు చెల్లింపులు చేసి ఇసుక పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. స్టాకు పాయింట్ వద్దకు ట్రాక్టర్‌లు ఇష్టానుసారంగా వస్తే సీజ్ చేస్తామని తెలిపారు. స్టాకు పాయింట్ వద్ద నిరంతరం పోలీస్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు వే బిల్లులను పరిశీలించిన తరువాతనే లోడింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌బాబు, రెవెన్యూ, పంచాయతీ, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల సందర్శన



మధురానగర్(విజయవాడసెంట్రల్):రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుమతిమేరకు కంచికచర్ల గురుకుల కళాశాల విద్యార్థినులు 42మంది శుక్రవారం శాసనసభ సమావేశాలను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ తెలిపారు. కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు లావణ్య, సత్యవాణి పర్యవేక్షణలో విద్యార్థులు శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా తిలకించారు. సభలోని విజిటర్స్ గ్యాలరీలో కూర్చుని శాసనసభ జరుగుతున్న తీరును చూసి ఆనందం వ్యక్తంచేశారు. విద్యార్థులు శాసనసభ సమావేశాల తీరును తిలకించేందుకు అవకాశం కల్పించిన స్పీకర్, ప్రభుత్వ పెద్దలకు ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు.

యువత దేశానికి ఉపయోగపడేలా మెలగాలి



నందిగామ టౌన్: యువత దేశానికి ఉపయోగపడేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అగ్నిపథ్‌ను రూపొందించారని మాజీ సైనిక ఉద్యోగులు, బీజేపీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక జయసిద్ధార్థ, నారాయణ ఆంగ్లో వేదిక్ పాఠశాల, చైతన్య కళాశాల, గాంధీ సెంటరులో కార్గిల్ విజయ్ దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధ సమయంలో 700ల మందికి పైగా భారత సైన్యం ప్రాణాలర్పించారన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా దేశానికి ఉపయోగపడేలా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు కందుల మాధవరావు, కోటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రసాద్, సుంకర ఆరోగ్యనాథ్, బీజేపీ నాయకులు కామేశ్వరరావు, కేదార్‌నాద్, శివ, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను దరి చేరనీయొద్దు

తిరువూరు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తిరువూరు సీఐ అబ్దుల్ నబీ సూచించారు. స్థానిక వాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు తిరువూరు పోలీసులు నిర్వహించారు. విద్యార్థులే లక్ష్యంగా అసాంఘిక శక్తులు మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నాయని, విద్యా సంస్థలనే వీటికి కేంద్రంగా చేసుకుంటున్నారని సీఐ పేర్కొన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గంజాయి, హెరాయిన్, డ్రగ్స్ జోలికి పోకుండా చదువుపై శ్రద్ధ చూపాలని సీఐ సూచించారు. ఎస్ఐ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బోన్ డెన్సిటీ పరీక్షలు చేయించుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్):మారిన జీవన విధానాలను బట్టి ప్రస్తుత సమాజంలో 50 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బోన్‌డెన్సిటీ పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ చల్లా హరికుమార్, వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బొండా సుజాత సూచించారు. స్థానిక చుట్టుగుంట లోని డాక్టర్ చల్లా హరికుమార్ హాస్పిటల్‌లో శుక్రవారం టొరెంట్ ఫార్మా ఆధ్వర్యాన ఉచితంగా బోన్‌డెన్సిటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనమయ్యే అవకాశం ఉందని, క్రమం తప్పకుండా బోన్ డెన్సిటీ పరీక్షలు చేయించుకోవటం ద్వారా ఎముకలను పరిరక్షించుకోవచ్చని సూచించారు.

ఆలయానికి రూ.51.70 లక్షల ఆదాయం

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆయా హక్కుల బహిరంగ వేలం పాటల ద్వారా రూ. 51.70 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో హేమలతాదేవి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, కిరాణా సామగ్రి, కూల్ డ్రింక్స్, స్వామివారి చిత్ర పటాలు అమ్ముకునే హక్కులకు కు శుక్రవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరికాయలు, కిరాణా సామగ్రి అమ్ముకునే హక్కులు రూ.32.65లక్షలు పలుకగా, కూల్‌డ్రింక్స్, స్వామివారి చిత్రపటాలు అమ్ముకునే హక్కులకు రూ.19.05 లక్షలు పలికినట్లు ఈవో వివరించారు. ఈ హక్కుల వేలం ద్వారా గతేడాది కంటే ఈసారి అదనంగా రూ.7.70లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హక్కుల వేలంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, కేసీపీ ప్రతినిధి రాంప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

అల్లూరు(వీరులపాడు): ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ముఖ్యంగా విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎంఈవో పాలెకెనడీ స్పష్టం చేశారు. మండలంలోని అల్లూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా సులభరీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. అంతే కాకుండా చదువులో వెనకబడిన వారిని గుర్తించి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవనం సాధ్యం

నందిగామ టౌన్: ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ హేమమాలిని సూచించారు. పట్టణంలోని 10వ వార్డులో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం కమిషనర్, ఆవార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖాధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యూటీకేర్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మహిళల్లో నైపుణ్యాలు పెంచి వారికి ఉపాధి చూపేందుకు ఆగస్టు 1వ తేదీ నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో బ్యూటీకేర్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలు ఈ శిక్షణలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఆసక్తిగల వారు పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డుతో ఆగస్టు 1వ తేదీలోగా విజయవాడ మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లో ఉన్న తమ సంస్థలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం 0866-2470420 నంబరులో సంప్రదించాల్సిదిగా ఆమె కోరారు.

కౌలు రైతుల ధర్నా


తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ఏ.కొండూరు: కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లాడుతూ భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు సాగుదారులను గుర్తించి అర్హులైన కౌలు రైతులకు కౌలు రైతు కార్డులు ఇవ్వాలన్నారు. పంట రుణాలు, పంట నష్టపరిహారం, పంటల బీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు వర్తింపజేయాలన్నారు. ఈ క్రాప్‌లో కౌలు రైతుల పేర్లు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు రకాలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జట్టి వెంకటేశ్వరరావు, ఏ అంబిరెడ్డి, పి. సుందరయ్య, కౌలు రైతులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com